# నేరము శిక్ష

**తన ముందున్న ఉత్తరాన్ని అప్పటికి నాలుగు సార్లు చదివాడు ఎస్.ఐ. అతుల్ వర్మ. ఆ ఉత్తరం ప్రముఖ బిజినెస్ మెన్ రామ్‌కుమార్ గుప్తాది.**

**తనకు ప్రాణపాయం ఉందని తనను కాపాడమని ప్రాధేయపడుతూ ఉత్తరం రాశాడు. అంతే కాదు అడ్వాన్స్‌గా ఈ డబ్బు ఉంచండి అంటూ ఓ పదివేల రూపాయలు కవర్‌లో ఉంచి మరీ పంపించాడు.**

## వెడియా

– ఆదిత్య

వ్యాపారస్తుల మధ్య వృత్తిపరమైన పోటీలో ఇలాంటి బెదిరింపులు సాధారణంగా జరుగుతూనే ఉంటాయి.

ఇది కూడా అలాంటిదే అనుకున్నాడు ఎస్.ఐ. కాని అందులో డబ్బు కూడా ఉంచడం అతనికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

గడియారం వైపు చూశాడు. సమయం అర్ధరాత్రి పన్నెండు గంటలు దాటినందువల్ల మర్నాడు ఉదయం రామ్‌కుమార్ గుప్తా ఇంటికి వెళ్ళడానికి నిర్ణయించుకున్నాడు.

మర్నాడు టీ.వీ.లో వార్తలు వింటున్న అతుల్ వర్మ విభ్రాంతికి గురయ్యాడు. ఫ్లాష్ న్యూస్... అంటూ టీ.వీ.లో ప్రముఖ బిజినెస్‌మెన్ రామ్ కుమార్ గుప్తా హత్య అన్న వార్త ప్రసారం జరుగుతోంది.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు ఎస్.ఐ. వెంటనే రామ్‌కుమార్ గుప్తా ఇంటికి జీపు తీసుకొని బయలుదేరాడు ఎస్.ఐ.అతుల్ వర్మ.

★★★

జీపు రామ్‌కుమార్ ఇంటి ఆవరణలో ప్రవేశించగానే అక్కడ గుమిగూడిన జనం తొలగి దారి ఇచ్చారు.

ఇల్లంత ఖాళీగా వుంది.

ఎక్కడా రామ్‌కుమార్ మృతదేహం కనిపించలేదు.

పెరటి వైపు చిన్న మట్టి దిబ్బ కనిపించింది. అందరు అక్కడే గుమికూడి ఉన్నారు.

తల భాగం మట్టిలో పూడ్చబడి ఉంది. కాళ్ళు ఇంకా పైకే కనిపిస్తున్నాయి.

చాలా విచిత్రంగా తోచింది ఎస్.ఐ. అతుల్ వర్మకు. రాత్రికి రాత్రే గుప్తా హత్య జరగడం ఆ శవాన్ని మట్టిలో పూడ్చాలనుకోవడం అంతా మిస్టరీగా తోచింది.

చుట్టూ ఉన్న మట్టిని పరిశీలనగా చూశాడు. ఆ మట్టిలో రెండురకాల షూ అచ్చులు కనిపించాయి.

ముందుగా పని మనిషి రాంబాయిని విచారించాడు.

''రాత్రి పది గంటలకే మెయిన్ డోర్ వేసాను. చివరగా అడ్వకేట్ అరవింద్ స్వామి సార్‌ను కలిసి వెళ్ళారు. ఆ తరువాత గుప్తాగారు ఏదో రాసు కుంటూ కూర్చున్నారు...నేను అవుట్ హౌస్‌లో పడుకున్నాను. ఉదయం లేచి అయ్యగారికి కాఫీ అందిద్దామని వెళ్ళేసరికి బెడ్‌రూమ్‌లో అయన కనిపించలేదు. బాల్కనీకున్న అద్దాల కిటికీలు తెరచి వున్నాయి. ఇంతలో ఇంట్లో ఉన్న టామీ మొరుగుతూ పెరట్లో మట్టి దిబ్బను కాళ్ళతో గీరడం కనిపించింది. నేను అక్కడకు వెళ్ళి చూసే సరికి నా కళ్ళు తిరిగాయి. ఇంట్లోకి వచ్చి మా పక్కింటి వాళ్ళకు ఫోన్ చేసాను...వాళ్ళు మిమ్మల్ని పిలిచారు'' అంటూ జరిగిందంతా వివరించింది రాంబాయి.

గుప్తా గదిలో అన్వేషించసాగాడు అతుల్ వర్మ. ఆ గదిలో ఎవరో ఆడవాళ్ళు కూర్చున్న ఆనవాళ్ళుగా పొడవైన కేశాలు కనిపించాయి.

అదే విషయం రాంబాయిని అడిగాడు. చెప్పాలా వద్దా అన్నట్టు దిక్కులు చూడసాగింది రాంబాయి.

''నువ్విలాగే నోరు మూసుకుంటే ఈ హత్యా నేరం నీ పైనే పడటం ఖాయం...'' అంటూ బెదిరించే సరికి రాంబాయి చెప్పడం ప్రారంభించింది.

''రాత్రి ఏడు గంటల వేళ శాంతాదేవి వచ్చింది. చాలాసేపు ఇక్కడే ఉంది. అలా వాళ్ళిద్దరూ చాలాసేపు గడిపారు''

''ఈ శాంతాదేవి ఎవరు..?''

''సివిల్ హాస్పిటల్‌లో హెడ్ నర్స్...'' చెప్పింది రాంబాయి.

''శాంతాదేవి రోజూ ఇక్కడికి వస్తుందా?''

''అయ్యగారికి రోజు ఇన్సులిన్ ఇంజక్షన్ చేసి వెళ్తుంది''

''ఆవిడ ఎక్కడుంటుందో తెలుసా..?''

''నాకు తెలీదు'' అంటూ అడ్డంగా తలూపింది రాంబాయి.

అప్పటికే పోలీసులు గుప్తా శవాన్ని గోతిలో నుండి పూర్తిగా బయటకు లాగారు. తలభాగం పూర్తిగా ఛిద్రమయి వుంది. శవాన్ని పోస్టుమార్టం కోసం సివిల్ హాస్పిటల్‌కు తరలించారు.

ఎస్.ఐ. వెళ్ళిపోతుంటే రాంబాయి ఏదో చెప్పాలన్నట్టుగా ఆగింది.

''ఏమిటి?''

''రాత్రి వేళ అయ్యగారి అబ్బాయి కబీర్ గోడ దూకి రావడం చూసాను. ఈ విషయం అయ్యగారికి తెలిస్తే మళ్ళీ గొడవవుతుందని ఎవ్వరికీ చెప్పలేదు''

''అంటే కబీర్ ఇంట్లో ఉండడా?''

''లేదయ్యా...పూనాలో ఉంటున్నాడు...''

''మరి దొంగలా గోడ దూకి రావాల్సిన అవసరం ఏమొచ్చింది... అంటే ఈ హత్య కబీర్ చేసుంటాండంటావా..?''

''పెద్దవాళ్ళ విషయాలు మాకెలా తెలుస్తా యండి'' గుంభనంగా అంది.

ముందుగా శాంతాదేవిని కలవాలనుకున్నాడు ఎస్.ఐ. వర్మ

★★★

సివిల్ హాస్పిటల్లో శాంతాదేవి గురించి విచారిస్తే ఆవిడ సెలవులో ఉందని తెలిపారు. హత్యకు సంబంధించిన వ్యక్తుల్లో రెండవ వ్యక్తి కబీర్.

పూనా వెళ్ళి కబీర్‌ను కలిసాడు ఎస్. ఐ. అతుల్ వర్మ.

కబీర్ ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో ఫోటోగ్రఫీ స్టూడెంట్. పోలీసుల్ని చూస్తూనే మొదట కంగారు పడ్డాడు కబీర్.

''మిస్టర్ కబీర్ మీ నాన్నగారు రామ్‌కుమార్ గుప్తా చనిపోయారు'' అని చెప్పగానే, ''డాడీ...'' అంటూ రెండుచేతుల్లో మొహం దాచుకొని ఘొల్లుమన్నాడు.

''కబీర్ మరీ అంతలా నటించకు. ఆ హత్య జరిగిన రాత్రి నువ్వు ఇంట్లోకి గోడ దూకి వచ్చావు కదూ..'' ఎస్.ఐ. నిలదీసేసరికి–

''ఆ రాత్రి నేను ఇంటికి వచ్చిన మాట నిజమే కాని ఈ హత్యకు నాకు ఎలాంటి సంబంధం లేదు..అసలు మా ఇంటికి శనిలా దాపురించింది ఆ రాక్షసి...'' అన్నాడు కబీర్ కసిగా.

''యూ మీన్ శాంతాదేవి గురించేగా నువ్వు మాట్లాడేది..?''

''అది దేవి కాదు దెయ్యం...మా నాన్నని వలలో వేసుకుంది. కొద్ది కాలం క్రితమే మా అమ్మగారు హఠాత్తుగా కన్నుమూసారు. ఇపుడు మా నాన్ననే లేపేసింది ఆస్తికోసం''

''మరి నువ్వు గోడ దూకి ఎందుకొచ్చావు?''

''నాకు అర్జంటుగా డబ్బు అవసరమైంది. నా రూమ్‌లో డబ్బుంది. దాని కోసం వచ్చాను. ఆ సమయంలో శాంతాదేవి అక్కడే ఉంది. వాళ్ళకంట పడకుండా నా పనిపూర్తి చేసుకుని వెళ్ళిపోయాను...''

''అవును, ఆ శాంతకు వెనకా ముందు ఎవరూ లేరా?''

''ఎందుకు లేరు...దానికో మొగుడున్నాడు.





# అజిత్ రహస్య చిత్రం

ఒక సినిమా మొదలయిందంటే దాని కథ, హీరో, హీరోయిన్లు, నిర్మాణ వ్యయం తదితర విషయాల గురించి కథలు ప్రచారంలోకి వచ్చేస్తాయి. దాదాపుగా అన్ని సినిమాలకీ ఈ సీను వుంటుంది. దీనికి భిన్నంగా అజిత్-రాజుసుందరం కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం గురించి మాత్రం ఇంత వరకు ఎలాంటి సమాచారం అటు కోలివుడ్‌లోను ఇటు టాలీవుడ్‌లోనూ లేదు. అజిత్ నటించిన కొన్ని సీన్స్ మాత్రమే మీడియా ముందుకి వచ్చాయి. మొత్తం కథ ఇంత వరకు బయటపెట్టకుండా అత్యంత గోప్యంగా షూటింగ్ జరుపుతున్నారు. సుహాసిని, నాజర్ అజిత్ తల్లిదండ్రులుగా నటిస్తున్నారు. ఇంతకు మించి దీని గురించిన వివరాలు ఏవీ బయటపెట్టడం లేదు.

వాడెక్కడో మిలిట్రీలో పనిచేస్తున్నాడని తెలుసు''

''ఇపుడు తను డ్యూటీలో సెలవు పెట్టి ఎటో వెళ్ళిపోయింది''

''పోలీసులు పట్టుకుంటారని పారిపోయింది'' అన్నాడు కబీర్.

''నాకో విషయం అర్థం కావట్లేదు కబీర్... శాంతాదేవి ఆస్తి కోసం మీ నాన్నను హత్య చేసిందంటున్నావు, ఆమెకు అడ్డు చెప్పేవాళ్ళు లేరుగా..పైగా హత్య జరిగిన రాత్రే మీ డాడి అడ్వకేట్‌ను పిలిపించాడట'' చెప్పాడు ఎస్.ఐ. వర్మ

''అయితే అడ్వకేట్ అరవిందస్వామిని కలిస్తే బాగుంటుంది''

''సరే అలాగే కలుస్తా...'' అంటూ అక్కడినుండి నిష్క్రమించాడు వర్మ.

★★★

అతని గుండెల మీద తల ఆన్చి ''ఇంకెంత కాలం మనకీ అజ్ఞాత వాసం...'' అడిగాందా పడతి.

ఆమెను మరింత బిగ్గరగా కౌగిలించుకుంటూ ''ఇంకొక్క నాలుగురోజులయిందటే ఆ డబ్బు నీ పేరున ట్రాన్స్‌ఫర్ అవుతుంది... మనిద్దరం యుఎస్ ఎగిరిపోదాం...అంతవరకు...''

అంటూ ఆమెను ఆనందపు లోకాల అంచుకు చేర్చాడు అతను.

''ఈ రోజు నాకెంతో సంతోషంగా ఉంది. అనుకోకుండా ఆ రోజు జరిగిన సంఘర్షణలు మనకు మేలు చేసాయికదూ..''

''సమయ స్ఫూర్తిగా నువ్విచ్చిన ఐడియా కూడా బాగా వర్కవుట్ అయింది కదూ...'' అంటూ ఆమెను అభినందించాడు

★★★

రామ్‌కుమార్ పోస్టుమార్టమ్ రిపోర్టును జాగ్రత్తగా పరిశీలించిన ఎస్.ఐ. అతుల్ వర్మ వెంటనే కబీర్‌ను పిలిపించాడు.

తన అనుమానం వ్యక్తం చేసాడు. కబీర్ చెప్పిన సమాధానం విని ఆశ్చర్యపోయాడు.

అలాగే శాంతాదేవి బ్యాంక్ ఎకౌంట్ చెక్ చేసాడు. ఆమె అకౌంట్‌లో డబ్బు అనూహ్యంగా పెరిగింది. బ్యాంకు దగ్గరే కాపలా ఏర్పాటు చేసాడు.

అతని అంచనా కరెక్టే అయింది.

రెండో రోజు బురఖా ధరించిన ఓ స్త్రీ శాంతాదేవి పేరున ఉన్న డబ్బునంతా డ్రా చేసుకొని బ్యాంకుకు కొద్ది దూరంలో ఆగి ఉన్న కార్‌లో కూర్చుంది.

కార్ ఎయిర్‌పోర్టు వైపు సాగిపోయింది. ఆ కారును వెంబడించాడు వర్మ.

కారులో నుండి ముందుగా దిగింది ఓ బురఖా స్త్రీ, వెనకనే ఓ గడ్డం వ్యక్తి కూడా దిగాడు. వాళ్ళిద్దరూ ఎయిర్‌పోర్టులోకి వెళుతుంటే అడ్డు పడ్డాడు ఎస్ఐ అతుల్‌వర్మ.

బురఖా స్త్రీ, గడ్డం వ్యక్తి కోపంగా-''ఏయ్ ఎవరు మీరు,. మమ్మల్నెందుకు అడ్డుకుంటున్నారు. మా ఫ్లైట్ మిస్సవుతుంది'' అన్నారిద్దరూ.

''మీరెక్కాల్సిన ఫ్లైట్ అటు కాదు ఇటు...'' అంటూ పోలీస్ జీపు చూపించాడు ఎస్. ఐ.

ఇద్దరూ ఉలిక్కిపడ్డారు.

మళ్ళీ గడ్డం వ్యక్తి బింకంగా ''మీరేం మాట్లాడుతున్నారో నాకర్థం కావట్లేదు...'' అన్నాడు.

''నీకు అర్థం అయ్యేట్లు విపులంగా వివరిస్తా నాతో రండి మిస్టర్ రామ్‌కుమార్ గుప్తా...'' ఎస్ఐ అతుల్ వర్మ ఆ మాట అనేసరికి అవాక్కయ్యాడు గడ్డం వ్యక్తి.

★★★

అందరూ పోలీస్‌స్టేషన్‌లో సమావేశమయ్యారు. వాళ్ళంతా ఎస్ఐ ఏం చెబుతాడో వినడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

''రామ్‌కుమార్ గుప్తాను హత్య చేసిన హంతకుడెవరో తెలుసుకోవాలని మీరంతా ఎంతో ఆత్రుతగా ఉన్నారో నాకు తెలుసు...'' అంటూ అక్కడున్న వాళ్ళందరి వైపు చూసాడు.

''ఈ కేసులో హతుడు, హంతకుడూ ఇద్దరూ ఒక్కరే. అర్థం కాలేదు కదూ! వివరిస్తాను చూడండి. రామ్‌కుమార్ హతుడు, అతన్ని హత్య చేసింది రామ్‌కుమారే...''

ఆ మాటలు విన్నవాళ్ళందరూ ఎస్.ఐ.కి పిచ్చెక్కిందేమో అనుకున్నారు. అందరూ అయోమయంలో వుండగా ''ఇటు చూడండి...'' అంటూ అక్కడున్న గడ్డం వ్యక్తి, గడ్డాన్ని ఊడబెరికాడు ఎస్ఐ అతను రామ్‌కుమార్ గుప్తా.

''రామ్‌కుమార్ గుప్తా, శాంతాదేవిలు తమ అక్రమ సంబంధాన్ని కొనసాగించుకోడానికి ఎవ్వరికీ రాని ఐడియా వచ్చింది వాళ్ళకు. ముందుగా పోలీసులను తప్పు దోవ పట్టించడానికి ఓ బెదిరింపు లేఖ సృష్టించారు.

రెండో అంకంగా మిలిట్రీ నుండి వచ్చిన శాంతాదేవీ భర్త రంజిత్‌ను దారుణంగా హత్య చేసి, ముఖాన్ని గుర్తుపట్టకుండా చిధ్రం చేసి రామ్ కుమార్ దుస్తులు తొడిగారు. లోకం దృష్టిలో రామ్ కుమార్ చనిపోయాడు. శాంతాదేవికి అడ్డు తొలగింది.

ఇద్దరు యు.ఎస్. ఎగిరిపోదామనుకున్నారు. కానీ రామ్‌కుమార్ శవం పోస్టుమార్టమ్ రిపోర్టులో ఓ కాలుకి స్టీల్‌రాడ్ ఉంది, అదే విషయం కబీర్‌ను అడిగాం. తన తండ్రికి అలాంటిదేమీ లేదన్నాడు. శాంతాదేవిపై నిఘా ఉంచాం. ఇదిగో ఇలా పట్టుబడ్డారు'' చెప్పడం పూర్తి చేశాడు వర్మ.

రామ్‌కుమార్ గుప్తా, శాంతాదేవిలు కటకటాల వెనక్కు చేరారు. కేసు విచారణలో వుంది.

★